సాక్షి
వరంగల్
సోమవారం । 8 । మే । 2023



పోలీస్ ప్రజావాణికి స్పందన

వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న 'పోలీస్ ప్రజావాణి'కి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని సీపీ వెల్లడించారు. - 8లో



బీమా ధీమా - 8లో

కార్మికులకు అండగా నిలిచేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ-శ్రమ్ పథకాన్ని ప్రవేశ పెట్టిం ది. ఈ పథకంపై అవగాహన లేకపోవడంతో చాలా మంది లబ్ధిపొందలేకపోతున్నారు.

గరిష్టం/కనిష్టం
37^0 /26^0

వాతావరణం

జిల్లాలో వాతావరణం ఆహ్లాదకరంగా ఉం టుంది. మధ్యాహ్నం ఎండ మామూలుగా ఉం టుంది. పలుచోట్ల చిరు జల్లులు కురిసే అవ కాశం ఉంది.

న్యూస్‌రీల్

జేపీఎస్‌ల వంటావార్పు



నర్సంపేట రూరల్: జేపీఎస్, ఓపీఎస్‌లను తక్ష ణమే రెగ్యులరైజ్ చేయాలని జూనియర్ పం చాయతీ కార్యదర్శులు సంఘం డివిజన్ నాయ కులు మధు, రాజ్‌కుమార్, రాంబాబు అన్నారు. నర్సంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో జూనియర్ పంచాయతీ కార్యదర్శు లు చేస్తున్న నిరవధిక సమ్మె ఆదివారం నాటికి పదో రోజుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పంచాయతీ క్యాదర్శులు వంటా వార్పు కార్యక్ర మాన్ని చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో పంచాయతీ కార్యదర్శులు విష్ణు, శం షోద్దిన్, శివ, అజయ్, అల్లావోద్దిన్, రాజు, వికాస్, శ్రవణ్, ఆనంద్, రమ్య, వాణి, మాలతి తదితరులు పాల్గొన్నారు.

అభ్యున్నతికి పాటు పడాలి



వరంగల్(పర్వతగిరి): మండలంలో గౌడల అభ్యున్నతికి మండల కమిటీ ఏర్పాటు చేసు కొని పాటుపడాలని గోపా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బైరి లక్ష్మీనారాయణగౌడ్ అన్నారు. జిల్లా స్థాయిలో గోపాకు గుర్తింపు తీసుకురావాల న్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని శ్రీకం ఠమహేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం జిల్లా నాయకుడు జక్క మధు అధ్యక్షతన సమా వేశం నిర్వహించారు. అనంతరం మండల కమిటీ అధ్యక్షుడిగా రంగు కుమారస్వామిగౌడ్, ప్రధాన కార్యదర్శిగా చింతల శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

శాసన మండలి డిప్యూటీ చైర్మన్‌ను కలిసిన సాంబయ్య



నర్సంపేట: తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్‌ను ఆర్‌పీఐ రాష్ట్ర కార్యదర్శి జన్ను సాంబయ్య హన్మకొండలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు బొజ్జ తారకం ట్రస్ట్ చైర్మన్ బొజ్జ విజయభారతి, బొజ్జ మహితలు ముద్రించిన బొజ్జ తారకం వ్యాసం పుస్తకాన్ని బండా ప్రకాశ్‌కు అందజే శారు. బొజ్జ తారకంను నేటి తెలంగాణ ప్రజలు, యువత ఆదర్శంగా తీసుకోవాలని బండా ప్రకాశ్ సూచించారు.

పద్మశాలీలు సభ్యత్వం పొందాలి



నర్సంపేట: రాష్ట్రంలోని 18 సంవత్సరాలు నిం డిన ప్రతి చోట పద్మశాలీలు సభ్యత్వం తీసు కోవాలని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు రామా శ్రీనివాస్ సూచించారు. ఈ మేరకు పట్టణంలోని పద్మశాలి సంఘం కార్యా లయంలో అధ్యక్షుడు రుద్ర ఓంప్రకాశ్ ఆధ్వ ర్యంలో ఆదివారం సభ్యత్వ నమోదు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యత్వ నమోదు ద్వారా సంఘంలో ప్రాతినిధ్యం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో గౌరవ అధ్యక్షుడు బాల్నె సర్వేశం, మం డల అధ్యక్షుడు కుసుమ భద్రయ్య, చందా మల్లయ్య, బాల్నె శరత్‌బాబు, కూరపాటి సుద ర్శన్, బాసాని చంద్రప్రకాశ్, కూచన శ్రీనివాస రావు, నామాల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పంట పొలంలోకి 'భగీరథ' నీరు



ఖానాపురం: భగీరథ పైపులైన్ లీకేజీ కావడంతో నీరంతా పంట పొలంలోకి చేరుకుంది. ఈ ఘటన మండల కేంద్రం శివారులో ఆదివారం చోటు చేసుకుంది. నర్సంపేట వైపు వెళ్తున్న పైపులైన్ ఖానాపురం శివారులోని పెట్రోల్ పంపు సమీపంలో లీకేజీ అయి భారీగా నీరు వృథాగా పోయింది. అయితే లీకేజీ నీరంతా పక్కనే ఉన్న పంట పొలంలోకి చేరింది. దీంతో వరి పంట పనలు తడిసిపోయాయి. విషయం తెలుసు కున్న భగీరథ అధికారులు నీటి సరఫరాను నిలిపివేశారు. పైపులైన్లు మార్చి సమస్య పరిష్క రిస్తామని ఏఈ సతీష్ తెలిపారు.

పల్లెల్లో క్రీడా పండుగ

- సీఎం కప్-2023 పేరిట పోటీలు
- ఈ నెల 15 నుంచి ప్రారంభం



కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు (ఫైల్)

చెన్నారావుపేట: గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు కను మరుగవుతున్న వేళ క్రీడా సంబురాలు ప్రారంభం కానున్నాయి. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిం చేందుకు సీఎం కప్-2023 పేరిట క్రీడా పండుగకు శ్రీకారం చుట్టారు. పోటీల నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఇటీవల డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సచివాలయంలో క్రీడాశాఖ మంత్రి శ్రీనివాస్ సంబంధిత ఫైల్‌పై తొలి సంతకం చేశారు. అనంతరం పోటీల నోటిఫికేషన్ విడుదలైం ది. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో క్రీడలు సజావు గా సాగేందుకు కమిటీలను వేసి, నిధులు సైతం విడుదల చేశారు. 15 నుంచి 36 సంవత్సరాల వ యసు కలిగిన వారు క్రీడా పోటీల్లో పాల్గొనున్నారు.

మండల స్థాయిలో..

మండల స్థాయిలో జరిగే పోటీలకు ఎంపీపీ చైర్మన్ గా వ్యవహరిస్తారు. ఎంపీడీఓ మెంబర్ కన్వీనర్‌గా, జెడ్పీటీసీ, తహసీల్దార్, ఎంఈఓ లేదా గెజిటెడ్ హెచ్ఎంలు, ఎస్సై, మున్సిపల్ కమిషనర్, పీడీ లేదా పీఈటీలు సభ్యులుగా వ్యవహరిస్తారు. పోటీల నిర్వహణకు రూ.15వేలు మంజూరు చేశారు. 5 క్రీడాంశాల్లో పురుషులు, మహిళలకు అథ్లెటిక్స్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, పురుషులకు ఫుట్‌బాల్ పోటీలు ఈ నెల 15 నుంచి 17 వరకు నిర్వహిస్తారు.

జిల్లా స్థాయిలో..

జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు చైర్మన్‌గా కలెక్టర్, వైస్ చైర్మన్‌గా ఐపీఎస్ అధికారి, కో-వైస్ చైర్మన్‌గా అడిషనల్ కలెక్టర్(లోకల్ బాడీ), కన్వీనర్‌గా జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి, సభ్యులుగా ఒలం పిక్ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, డీఈఓ, ఇండస్ట్రీస్ జీఎం, మున్సిపల్ కమిషనర్ వ్యవహ రిస్తారు. పోటీల నిర్వహణకు రూ.75వేలు మం జూరయ్యాయి. 11 క్రీడాంశాల్లో పురుషులు, మహిళలకు అథ్లెటిక్స్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, హ్యాండ్‌బాల్, స్విమ్మింగ్‌తో పాటు పురుషు లకు ఫుట్‌బాల్, బాక్సింగ్, రెజ్లింగ్‌పోటీలు ఈ నెల 22 నుంచి 24 వరకు జరుగను న్నాయి.

రాష్ట్రస్థాయిలో..

మండల, జిల్లా స్థాయిలో నిర్వ హించిన విధంగానే రాష్ట్రస్థాయి లో నిర్వహిస్తారు. ఇలా ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేయబడుతాయి. మం డల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారు లు జిల్లా స్థాయిలో.. అక్కడ ప్రతిభ కనబర్చిన క్రీడా కారులు రాష్ట్ర స్థాయిలో ఆడ తారు. రాష్ట్ర స్థాయిలో విజేత లుగా నిలిచిన వారికి నగదు బ హుమతి ఇస్తారు. వ్యక్తిగత విభాగంలో మొదటి స్థానానికి రూ.20వేలు, ద్వితీయ స్థానానికి రూ.15వేలు, తృ తీయ స్థానానికి రూ.10వేలు ఇస్తారు. టీం విభాగంలో మొదటి స్థానానికి రూ.లక్ష, ద్వి తీయ స్థానానికి రూ.75 వేలు, తృతీయ స్థానానికి రూ.50 వేలు ఇవ్వనున్నారు.



క్రీడాకారులకు వరం



సీఎం కప్ పోటీలు గ్రామీణ క్రీడాకారులకు వరం. క్రీ డాకారులను ఉత్సాహ పర్చేందుకు, వారి ప్రతిభను వెలికితీయడానికి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. క్రీడాకారులు వినియోగించుకోవాలి.

- బాదావత్ విజేందర్, ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడు

క్రీడాకారులను ప్రోత్సహించేందుకే..



క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తుంది. దీంతో గ్రామాల్లో క్రీడా సందడి కనిపి స్తుంది. మండల, జిల్లా స్థాయిలో రాణించిన వారికి రాష్ట్ర స్థాయి లో మంచి బహుమతులు అందిస్తుంది.

- ఇందిర, జిల్లా యువజన క్రీడల అధికారి

విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సందడిగా మారిన తాళ్ల పద్మావతి సెంటర్



'నీట్' ప్రశాంతం

- 99.1 శాతం విద్యార్థుల హాజరు
- నిమిషం నిబంధనతో పరీక్ష కోల్పోయిన ముగ్గురు
- కన్నీటి పర్యంతమైన ఓ విద్యార్థిని



తాళ్ల పద్మావతి ఫార్మసీ కళాశాల సెంటర్ వద్ద ఆలస్యంగా వచ్చిన విద్యార్థులు

విద్యారణ్యపురి: జాతీయ స్థాయి వైద్య విద్యలో ప్రవేశానికి ఆదివారం నిర్వహించిన నేషనల్ టెస్టిం గ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) నీట్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. వరంగల్ నగర పరిధిలో కిషన్‌పుర చైతన్య డిగ్రీ కళాశాల, ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్, వరం గల్ పబ్లిక్ స్కూల్, వరంగల్ నిట్ కళాశాల, కాజీపే టలోని సేయింట్ గాబ్రియల్ స్కూల్, సేయింట్ పీటర్స్ స్కూల్, నంది హిల్స్‌లోని నూ సైన్స్ పీజీ కళాశాల, హంటర్‌రోడ్డులోని అల్లూరి ఇన్‌స్టిట్యూట్, ఉర్సులోని తాళ్లపద్మావతి ఫార్మసీ కళాశాల, హసన్ పర్తిలోని గ్రీన్ వుడ్ స్కూల్ కేంద్రాల్లో నీట్ పరీక్ష నిర్వహించారు. నిమిషం నిబంధన కారణంగా చాలా మంది ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరు కున్నారు. మధ్యాహ్నం 2 నుంచి 5.20 వరకు జరిగే ఈ పరీక్ష కోసం ఉదయం 11 గంటల నుంచే సెం టర్ల నిర్వాహకులు.. విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి లోనికి అనుమతించారు. డ్రెస్ కోడ్‌తో పాటు ఆభరణాలు, షూస్‌కు సంబంధించి నిబంధనలు పక్కాగా అమలు చేశారు. బయోమెట్రిక్ అటెండెన్స్ తీసుకున్నారు. మధ్యాహ్నం 1.30 గంటల తరు వాత ఎవరినీ అనుమతించలేదు. ఉర్సులోని తాళ్లప ద్మావతి ఫార్మసీ కళాశాల సెంటర్‌కు స్వప్న, అబిత, జెబిన్ 1.45 గంటలకు రావడంతో అనుమతించలే దు. గేట్‌వద్ద ఉన్న సిబ్బందిని బతిమిలాడినా విన లేదు. స్వప్న అనే విద్యార్థిని కన్నీరు పెట్టుకున్నారు. విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు రావటంతో సెంటర్ల వద్ద సందడి వాతావరణం కనిపించింది. ప్రతి పరీక్ష కేంద్ర వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. మొత్తం 10 కేంద్రాల్లో కలిపి 5,300 మంది నీట్ పరీక్ష రాయాల్సి ఉండగా.. 5,249(99.1 శాతం) హాజరయ్యారని నీట్ ఎం ట్రిన్స్ ఎగ్జామ్ సిటీ ఇన్‌చార్జ్ వరంగల్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ శ్రీరాముల ఉమారాణి తెలిపారు. ఆమె పలు సెంటర్లను సందర్శించి పరీక్షల నిర్వహణను పరిశీలించారు.

అంధకారంలో ఎస్సీ కాలనీలు

- కరెంటు మీటర్లు పెట్టుకోలేదని వైర్ల తొలగింపు
- ఎలుకుర్తి విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ఆందోళన



లైన్ ఇన్‌స్పెక్టర్‌తో మాట్లాడుతున్న కాలనీవాసులు

గీసుకొండ: మండలంలోని ఎలుకుర్తి హవేలిలోని మూడు ఎస్సీ వాడల్లో మూడు రోజులుగా కరెంటు సరఫరాను విద్యుత్‌శాఖ వారు నిలిపేశారు. కాలనీకి కరెంటు సరఫరా అయ్యే జంపర్లను కట్ చేయడం తో అంధకారంలో గడపాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామంలో సుమారు 500 వరకు ఎస్సీ కుటుం బాలు ఉండగా వారిలో చాలా మంది విద్యుత్ మీటర్లను ఏర్పాటు చేసుకోకుండా కరెంటు వైర్లు తగిలించి డైరెక్టుగా వాడుకుంటున్నారు. అయితే ప్రతీ ఎస్సీ కుటుంబం రూ.1,080 చెల్లిస్తే మీటర్ ఇస్తామని, ప్రతి నెల 101 యూనిట్ల వరకు ఫ్రీగా కరెంటు వాడుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని విద్యుత్‌శాఖ అధికారులు చెబుతు న్నారు. అయితే తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వ కుండా జంపర్లను కట్ చేయడాన్ని నిరసిస్తూ ఆదివారం ఎలుకుర్తి సబ్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేశారు. లైన్ ఇన్‌స్పెక్టర్ పాషాతో వాదనకు దిగారు. మండలంలో ఏ గ్రామంలో లేని విధంగా తమ గ్రామంలో ఇలా చేయడం ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఏమీ చేయలేమని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కరెంట్ సరఫరా బంద్ చేశామని, మీటర్లు పెట్టుకుంటే మంచిదని నచ్చచెప్పారు. ఈ విషయమై ఎంపీపీ బీమగాని సౌజన్య, సర్పంచ్ పూంద్రు జయపాల్ రెడ్డి వేర్వేరుగా ఎస్ఈకి ఫోన్ చేసి మరోసారి అవకాశం ఇస్తే మీటర్లు పెట్టుకునే అవకాశం ఉందని, కరెంటు సరఫరాను పునరుద్ధ రించాలని అధికారులను కోరారు. ఆందోళనలో కాంగ్రెస్ నాయకులు నల్ల సురేశ్ తదితరులు పాల్గొ న్నారు.

వేతన వెతలు

- 45 రోజులుగా ఇబ్బందులు పడుతున్న ఉపాధి కూలీలు
- జిల్లాలో రూ.4.83 కోట్లు పెండింగ్



ఉపాధి పనులు చేస్తున్న కూలీలు (ఫైల్)

నల్లబెల్లి: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకం కూలీలకు పూర్తి స్థాయిలో భరోసా ఇవ్వడంలేదు. పని చేసి 45 రోజులు గడుస్తున్న వేత నాలు అందక నానా అవస్థలు పడుతున్నారు. పల్లె లో కూలీ పనులు దొరకకపోవడంతో చాలా మంది ఎండనకా, వాననకా ఉపాధి హామీ పనులకు వెళ్లిన పని చేసిన వేతనం డబ్బులు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో పస్తులుండాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేతనం కోసం ఫీల్డ్ అసిస్టెంట్‌ల ఇళ్లతో పాటు మండల పరిషత్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇబ్బందులు పడుతున్న కూలీలు

జిల్లాలో 323 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయి. పంట కాల్వలు, చెరు వుల పూడికతీయడం, పాంఫండ్స్, ఫిష్‌పాండ్స్ నిర్మించడం తదితర పనులు చేస్తున్నారు. జిల్లాలో జాబ్ కార్డులు 1,28,983 ఉండగా.. ప్రతి రోజు సుమారు 17,952 మంది ఉపాధి హామీ పనులు చేస్తున్నారు. ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు వేతనాలు సకాలంలో అందడంలేదు. పని చేసిన 15 రోజుల్లోగా వేతనాలు చెల్లించాలని నిబంధన ఉన్నా.. 45 రోజులు గడుస్తున్నా వేత నాలు మంజూరు కావడంలేదు. ఇప్పటివరకు జిల్లా లో రూ.4.83 కోట్లు పెండింగ్ వేతనాలు చెల్లిం చాల్సి ఉంది. గతంలో వేసవి కాలంలో పని చేసి కూలీలకు అదనంగా 10 నుంచి 30 శాతం వరకు అదనంగా వేతనాన్ని అందించేవారు. కానీ ప్రస్తుతం వేసవిలో అదనపు వేతనాన్ని అందించ డంలేదని కూలీలు ఆరోపిస్తున్నారు. ఫలితంగా కూలీ గిట్టుబాటు కాకపోవడంతో గ్రామాల్లో ఉపాధి హామీ పనులు చేసేందుకు కూలీలు ఉత్సాహం చూపడంలేదు. ఇప్పటికై న అధికారులు ప్రత్యేక చొరవచూపి వేతనాలు వచ్చేలా చూడాలని కూలీలు కోరుతున్నారు.

మండలాలు:	11
గ్రామ పంచాయతీలు:	323
జాబ్ కార్డులు ఉన్న కుటుంబాలు:	1,28,983
పని చేస్తున్న కూలీలు:	17,952

ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాం..



వ్యవసాయ పనులు లేకపోవ డంతో ఉపాధి హామీ పనులకు వెళ్లాను. కూలీ డబ్బులతో జీవిస్తున్నాను. 45 రోజులుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయి. చేసిన పనికి వేతనం ఇవ్వకపోతే ఎలా? ఇప్పటికైనా కూలీలకు సకాలంలో వేతనాలను అం దించాలి.

-గాదెం లచ్చమ్మ, ఉపాధి కూలి, మేడపల్లి

వేతనాలు చెల్లిస్తున్నాం..



కొత్త సాఫ్ట్‌వేర్ కారణంగా కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తుతు న్నాయి. ఈ సమస్యలను త్వర గా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం. కూలీలు ఆం దోళన చెందాల్సిన అవసరంలేదు. సకాలంలో వేత నాలు చెల్లిస్తాం.

- సంపత్ రావు, డీఆర్‌డీఓ

రుణాలు ఏకకాలంలో మాఫీ చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న శోభన్

నర్సంపేట: సీఎం కేసీఆర్ 2018లో ప్రకటించిన లక్ష లోపు రుణాలను ఏక కాలంలో మాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, జిల్లా కార్యదర్శి ఈసంపల్లి బాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు రైతు సంఘం జిల్లా విస్తృత స్థాయి సమావేశం జిల్లా అధ్యక్షుడు పుచ్చ కాయల కృష్ణారెడ్డి అధ్యక్షతన ఆదివారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలం సాగు మరో నెల రోజుల్లో ప్రారంభమ వుతున్న బ్యాంకులు రైతులకు పంట రుణాలు ఇవ్వడం లేదన్నారు. బ్యాంకులు రైతులకు పంట రుణాలు ఇవ్వకపోవడంతో అధిక వడ్డీకి ప్రైవేట్ వారి వద్ద తీసుకువచ్చి అప్పులపాలవుతున్నార న్నారు. వెంటనే రైతులకు పంట రుణాలను స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం ఇవ్వాలని, అర్హత గల వారికి రుణాలు ఇవ్వడానికి ఎలాంటి అభ్యంతరం చెప్ప కుండా ఇవ్వాలన్నారు. బ్యాంకర్లకు ప్రభుత్వం ఆదే శాలిచ్చి పంట రుణాలు ఇవ్వడానికి వీలుగా ఏ ఈఓల ద్వారా ఏర్పాటు చేసి చర్యలు చేపట్టాలన్నా రు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జి ల్లా ఉపాధ్యక్షుడు కె.కుమారస్వామి, కడియాల వీ రాచారి, బీరం శ్రీనివాస్, కట్కూరి శ్రీనివాసరెడ్డి, ఎస్‌కె.అన్వర్, అమరేందర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, నాం పల్లి కేశవులు, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

రుద్రేశ్వరాలయంలో న్యాయమూర్తుల పూజలు



న్యాయమూర్తి రాధారాణి శ్రీనివాస్ దంపతులకు మహాదాశీర్వచనం అందజేస్తున్న ఉపేంద్రశర్మ

హన్మకొండ కల్చరల్ : హనుమకొండలోని శ్రీరుద్రే శ్వరస్వామి వారి వేయిస్తంభాల దేవాలయాన్ని ఆదివారం వరంగల్ జిల్లా కోర్టు ప్రధాన న్యాయ మూర్తి రాధారాణి శ్రీనివాస్ దంపతులు, భూపాల పల్లి జిల్లా కోర్టు న్యాయమూర్తి జయరాంరెడ్డి, జూని యర్ సివిల్ జడ్జి రాంచంద్రారావు, హనుమకొండ జిల్లా కలెక్టర్ బంధువులు సందర్శించారు. శ్రీరుద్రే శ్వరుడికి పూజలు నిర్వహించిన అనంతరం వారికి ఆలయ మహామండపంలో ప్రధానార్చకులు గంగు ఉపేంద్రశర్మ తీర్థప్రసాదాలు మహా దాశీర్వచనం అందజేశారు. న్యాయమూర్తులకు ఈఓ వెంక టయ్య దేవాలయ ప్రాశస్త్యాన్ని వివరించారు.

నేడు గ్రేటర్ వరంగల్ గ్రీవెన్స్



వరంగల్ అర్బన్ : వరంగల్ మహా నగరపాలక సం స్థ(జీడబ్ల్యూఎంసీ) గ్రీవెన్స్ సోమవారం నిర్వహిస్తు న్నట్లు డిప్యూటీ కమిషనర్ అనిసుర్ రషీద్ ఒక ప్రక టనలో తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి రాత పూర్వకంగా అందచేసే దరఖాస్తులను మధ్యా హ్నం వరకు స్వీకరిస్తామని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సీపీఆర్‌పై అవగాహన పెంచుకోవాలి

ఎంజీఎం: సీపీఆర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన పెం చుకోవాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వద్దిరాజు రాకేశ్ అన్నారు. ఆదివారం వరంగల్‌లోని ఐఎంఏ హాల్ లో వాసవి కేసీజీఎఫ్ డాక్టర్స్, ఐఎంఏ, వరంగల్ అనస్తీషియా బ్రాంచ్ సభ్యులు సంయుక్తంగా సీపీ ఆర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసద స్సుకు ముఖ్య అతిథిగా వచ్చిన డాక్టర్ వద్దిరాజు రాకేశ్ మాట్లాడుతూ.. ఈమధ్యకాలంలో గుండె పోటు మరణాలు పెరిగిన నేపథ్యంలో.. ప్రతీ ఒక్కరూ సీపీఆర్‌పై అవగాహన పెంచుకోవాల న్నారు. దీనిపై అవగాహన ఉంటే మరణాల రేటు తగ్గుతుందన్నారు. ఈసందర్భంగా సీపీఆర్‌పై శిక్షణ పొందిన వారికి బ్రాంచి ప్రతినిధులు సర్టిఫికెట్‌లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా గవర్నర్ రవ్వగీతా, మురళీకృష్ణ, రీజినల్ చైర్మన్ వల్లాల పృథ్వీరాజు, నరేశ్, ప్రవీణ్, దినేశ్, అశోక్‌కు మార్, పుష్పేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

వస్తు ప్రామాణికాలపై అవగాహన అవసరం

నయీంనగర్: వినియోగదారులు వస్తువులు కొను గోలు చేసేటప్పుడు వాటి ప్రామాణికాలపై అవగా హన కలిగి ఉండాలని దక్షిణాది రాష్ట్రాల వినియోగ దారుల సమన్వయ సమితి అధ్యక్షుడు డాక్టర్ పల్లె పాడు దామోదర్ అన్నారు. ఆదివారం హనుమకొం డ రాంనగర్‌లో జిల్లా వినియోగదారుల సలహా సం ఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదస్సులో ఆయ న మాట్లాడారు. భారతదేశ జాతీయ ప్రమాణాల సంస్థ(బీఐఎస్), జాతీయ స్థాయి నేషనల్ ఇనిస్టి ట్యూట్ ఆఫ్ ట్రైనింగ్ ఫర్ స్టాండర్డ్స్(నిట్స్) ఆధ్వ ర్యాన నోయిడాలో ఈనెల 9, 10 తేదీల్లో బీఐఎస్ నిర్దేశించిన ప్రామాణికాలపై శిక్షణ కార్యక్రమం ఉం దని ఆయన చెప్పారు.

ఆంక్షలు లేకుండా భవనాలు నిర్మించాలి



సమావేశంలో మాట్లాడుతున్న రాజేందర్

నర్సంపేట: ఆంక్షలు లేకుండా కుల సంఘాల కమిటీ హాల్ భవనాలు నిర్మించాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లా డుతూ గతంలో కుల సంఘాల భవనాలు ఏ విధం గా మున్సిపాలిటీలో తీర్మాణం లేకుండా నిర్మాణం జరిగాయో అదే విధంగా నిర్మాణం జరగాలన్నారు. ఎలాంటి అభ్యంతరం లేని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భవనం, రాంనగర్ ఎస్సీ కమిటీ హాల్‌ను ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. ఈ విషయంలో అఖిల పక్ష నాయకుల సమక్షంలో బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, ఉపాధ్య క్షుడు వేముల సారంగం, మహిళా అధ్యక్షురాలు నూనె పద్మ, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఆడెపు రమాదేవి, గొర్రె నవీన్, చింతల క్రాంతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జ్ఞాపకాలను నెమరువేసుకుని..



గురువులతో పూర్వ విద్యార్థులు

- ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నల్లబెల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాలలో 2002-03 పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఒకరినొకరు ఆ ప్యాయంగా పలుకరించుకుని యోగక్షేమాలు తెలు సుకుంటూ ఉద్వేగానికి గురయ్యారు. పాఠశాలలో చదివిన పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనం దంగా గడిపారు. జీవితంలో స్థిరపడానికి దోహదప డిన అంశాలు, విద్యాభివృద్ధికి కృషి చేసిన ఉపాధ్యా యులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా గురు వులకు పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పిట్టల క్రాంతి, సుదగాని ప్రవీణ్, ఎర్రల ప్రవీణ్, ముత్యాల రాజేందర్, కడియాల ప్రవీణ్, సామల సునిల్, రామిని నాగరాజు, నితీష్, స్వప్న, సుమలత, సంధ్యారాణి పాల్గొన్నారు.

క్లుప్తంగా

భవన నిర్మాణ సామగ్రి చోరీ

కాజీపేట అర్బన్ : మండలంలోని కడిపికొండ రాజీవ్‌గృహకల్ప సముదాయం ప్రాంతంలోని కాళోజీ ఇంద్రానగర్‌లో సెంట్రింగ్ సామగ్రి చోరీ జరిగిన సంఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. సెంట్రింగ్ మేస్త్రీ యాదగిరి కథనం ప్రకారం. ఇంద్రానగర్‌లో ఓ ఇంటి నిర్మాణ పనుల్లో భాగంగా స్లాబ్‌కు సెంట్రింగ్ ఇనుప ప్లేట్స్‌ను అమర్చి, మిగిలిన వాటిని స్లాబ్ క్రిందనే భద్రపరిచాడు. ఆదివారం ఉదయం ఇంటి నిర్మాణ ప్రాంతానికి రాగా సెంట్రింగ్ ప్లేట్స్ కనిపించలేదని వాపోయారు. సుమారు రూ.75వేల విలువ గల సామగ్రిని గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారన్నారు. సమాచారాన్ని మడికొండ పోలీసులకు అందజేసినట్లు తెలిపాడు. సమీపంలోని సీసీ కెమెరాలను పరిశీలిస్తే చోరీ వివరాలు తెలిసే అవకాశం ఉందన్నారు.

కారును ధ్వంసం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు

వరంగల్ క్రైం: హన్మకొండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బ్రాహ్మణవాడలో శ్రీనిలయం అపార్ట్‌మెంట్ సెల్లార్‌లో పార్కింగ్ చేసిన కారుపై గుర్తుతెలియని వ్యక్తులు శనివారం అర్ధరాత్రి కారుపై దాడి చేసి అద్దాలు పగులగొట్టి ధ్వంసం చేశారు. కారు ఓనర్ మురళి రియల్ ఎస్టేట్ వ్యాపారి శనివారం తిరుపతి దేవస్థానానికి వెళ్లిన తర్వాత దాడి జరిగింది. దాడి జరిగిన దృశ్యాలు అపార్ట్‌మెంట్‌లోని సీసీ కెమెరాలలో రికార్డు అయినట్లు తెలిసింది. అపార్ట్‌మెంట్ కార్యవర్గం హన్మకొండ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఈ విషయంపై ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌జీని వివరణ అడుగగా కారుపై దాడి జరిగిన విషయం తెలిసిందని, బాధితుడి నుంచి ఫిర్యాదు స్వీకరించిన అనంతరం దర్యాప్తు చేపడతామని చెప్పారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

నర్సంపేట రూరల్ : ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఉరివేసుకొని ఒకరు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన వరంగల్ జిల్లా నర్సంపేట మండలంలోని కమ్మపల్లిలో ఆదివారం చోటుచేసుకుందని ఎస్సై బొజ్జ రవీందర్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. చెన్నారావు మండలంలోని కోనాపురం గ్రామానికి చెందిన జన్ను అనిల్ (35) గీసుగొండ మండలం కొమ్మాలకు చెందిన మంజులతో కొన్నేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యలతో గొడవలు జరుగుతుండడంతో పెద్దలు పలుమార్లు నచ్చజెప్పారు. ఆరు నెలల క్రితం అనిల్ సోదరి గ్రామమైన కమ్మపల్లికి తీసుకెళ్లి అక్కడే పనిచేసుకుంటూ అనిల్ కుటుంబ సభ్యులతో కలిసి ఉంటున్నాడు. ఆదివారం భార్య మంజుల తల్లిగారింటికి వెళ్లింది. ఇంటి వద్ద ఎవరూలేని సమయంలో కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు తాళలేక చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం నర్సంపేట ఆస్పత్రికి తరలించారు. భార్య మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



బీమా.. ధీమా

- కార్మికులకు జీవన భద్రత
- ఈ-శ్రామ్ నమోదుకు స్పందన
- కార్మికశాఖ దృష్టి సారిస్తే సత్ఫలితాలు



నెహ్రూసెంటర్ : సంఘటిత, అసంఘటిత కార్మికులకు అండగా నిలిచేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ-శ్రామ్ పథకాన్ని ప్రవేశపెట్టింది. భవన నిర్మాణ కార్మికులు అధికంగా ఉన్నా.. సాధారణ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారి సంఖ్య చాలా తక్కువే. పథకంపై అవగాహన లేకపోవడంతో చాలా మంది లబ్ధిని పొందలేకపోతున్నారు. కార్మిక సంక్షేమ శాఖ అధికారులు దృష్టి సారిస్తే ప్రతి కార్మికుడికి ఉపయోగపడే అవకాశం ఉందని, ఆ దిశగా చర్యలు చేపట్టాలని కార్మిక సంఘాల నాయకులు కోరుతున్నారు.

పథకానికి అర్హులు ఎవరంటే..

సంఘటిత, అసంఘటిత కార్మిక రంగంలో పని చేస్తున్న సుమారు 54 రకాల పనులు చేస్తున్న కార్మికులంతా కార్మిక శాఖ ద్వారా అర్హులుగా ఉన్నారు. ప్రధానంగా బిల్డింగ్ వర్కర్స్, పెయింటర్స్, తాపీమేస్త్రీలు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ పనుల్లో పని చేసే కార్మికులందరూ ఈ పథకం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుంటే లబ్ధిపొందచ్చు.

నమోదు ఇలా ..

అన్ని వర్గాల కార్మికులు ఈ-శ్రమ్ కార్డు పోర్టల్ తోపాటు మీ సేవా కేంద్రాలు, ఆన్‌లైన్ సెంటర్లలో నమోదు చేసుకోవచ్చు. శాశ్వత అంగవైకల్యం, మృతి చెందిన కార్మికుల కుటుంబాల నామినీకి రూ.2 లక్షల పరిహారం అందజేస్తారు. ఆదాయం పన్ను కట్టేవారు, ఈఎఫ్, పీఎఫ్ చెల్లించే వారు ఈ పథకానికి అనర్హులు.

కార్మిక శాఖ అందిస్తున్న చేయూత..

- కార్మికుడి కుమార్తెకు రూ.30 వేల ఆర్థికసాయం
- కార్మికుడి భార్య/కుమార్తె రెండు కాన్పులకు రూ. 30 వేల చొప్పున చెల్లింపు
- సాధారణ మరణానికి రూ.లక్ష, అంత్యక్రియలకు రూ. 30 వేలు అందజేస్తారు.
- ప్రమాదవశాత్తు మృతి చెందితే అంత్యక్రియల ఖర్చులతో పాటు రూ. 6 లక్షల 30 వేలను అందజేస్తారు.
- సాధారణ అంగవైకల్యం జరిగితే రూ. 6 వేల నుంచి రూ. లక్ష వరకు ఆర్థికసాయం అందుతుంది.

సాధారణ లేబర్‌కార్డు రిజిస్ట్రేషన్ ఇలా..

సంఘటిత, అసంఘటిత రంగాల్లో పని చేస్తున్న కార్మికులు మీసేవా కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకునేందుకు వీలుంటుంది. మీసేవా కేంద్రాల్లో రూ.110 చెల్లించి దరఖాస్తులు చేసుకోవాలి. ఆధార్, బ్యాంక్ అకౌంట్, రేషన్‌కార్డు, పాస్‌పోర్టు ఫొటోలతో పాటు దరఖాస్తు చేసుకున్న ఫారాన్ని కార్మిక శాఖ కార్యాలయంలో అందజేయాల్సి ఉంటుంది. అధికారులు దరఖాస్తును పూర్తిస్థాయిలో పరిశీలించిన అనంతరం కార్మికుడికి గుర్తింపు కార్డులను మంజూరు చేస్తారు. ఐదేళ్లకోసారి రెన్యూవల్‌కు అవకాశం ఉంటుంది.

కార్మికులకు తెలియజేస్తున్నాం



భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికులకు కార్మికశాఖ అందజేస్తున్న సంక్షేమ పథకాలపై వివరిస్తున్నాం. కార్మికులు ప్రభుత్వం ద్వారా లబ్ధి జరగాలంటే కార్మికుడిగా పేరు నమోదు చేసుకుని ఉండాలి. ఈ-శ్రమ్ నమోదు కోసం ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసి అవగాహన కల్పించి నమోదు చేయించాం.

- రమేష్, అసిస్టెంట్ లేబర్ అధికారి, మహబూబాబాద్

పెండింగ్ క్లెయిమ్స్ వెంటనే చెల్లించాలి



కార్మికశాఖ ద్వారా కార్మికుల కుటుంబాలకు చెల్లించాల్సిన క్లెయిమ్స్ తాలుకూ ఆర్థికసాయం అందడంలో తీవ్ర జాప్యం జరుగుతుంది. దరఖాస్తులు చేసుకున్న వారికి వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలి.

- మంద శంకర్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి

కార్మికులకు సౌకర్యాలు కల్పించాలి



జిల్లాలో సంఘటిత, అసంఘటిత రంగాల్లో పని చేసే కార్మికులు లక్షల్లో ఉన్నారు. ప్రభుత్వం కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలి. అందరికీ జరిగేలా అధికారులు చొరవ చూపాలి.

- ఆకుల రాజు, సీఐటీయూ మానుకోట జిల్లా అధ్యక్షుడు

మహిళ దారుణ హత్య

- తలపై మోదీ చంపిన దుండగులు
- వంజరపల్లి రోడ్డు పక్కన మృతదేహం
- సంఘటనా స్థలాన్ని సందర్శించిన ఈస్ట్‌జోన్ డీసీపీ, మామునూరు ఏసీపీ
- క్లూస్‌టీం, డాగ్ స్క్వాడ్‌తో ఆధారాల సేకరణ



మృతదేహం వద్ద ఆధారాలు సేకరిస్తున్న డాగ్ స్క్వాడ్, క్లూస్‌టీం



శౌరి (ఫైల్)

సంగెం: బండరాయితో తలపై మోది మహిళను అతి దారుణంగా హత్య చేసిన ఉదంతం వరంగల్ జిల్లా సంగెం మండలంలోని వంజరపల్లిలో ఆదివారం ఉదయం కలకలం రేపింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పల్లారుగూడ రెవెన్యూ శివారు వంజరపల్లికి చెందిన కొడగాని శంకర్‌రావు రోజు మాదిరిగా ఉదయం గేదెలను తోలుకుని వ్యవసాయబావి వద్దకు వెళ్తున్నాడు.రోడ్డు పక్కన వెళ్తుండగా దూడ ఒక్కసారిగా బెదిరింది. అటుగా చూడడంతో తొప్పెట్ల ఎల్లయ్య వ్యవసాయ భూమి వద్ద మహిళ రక్తపు మడుగులో మృతదేహం కన్పించింది. వెంటనే సర్పంచ్ భర్త పెంతల అనీల్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఆయన వచ్చి చూసి వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్సై భరత్ చేరుకుని ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి ఈస్ట్ జోన్ డీసీపీ కరుణాకర్, మామునూర్ ఏసీపీ కృపాకర్, పర్వతగిరి సీఐ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది చేరుకున్నారు. డాగ్ స్క్వాడ్, క్లూస్‌టీం రంగంలోకి దిగి ఆధారాలు సేకరించారు. మృతదేహం వద్ద లభ్యమైన పర్సులో రూ 5, 280 నగుదు, ఐదు రూపాయల కాయిన్, రోడ్డుపై పగిలిన గాజులు, ఒక కాలి చెప్పు, కాలిపట్టాతో పాటుగా మృతురాలి వేలిముద్రలు, రోడ్డుపై పడిన రక్తంను సేకరించారు. మృతదేహం ఎడమపక్కన కనుబొమ్మ, ముక్కు, కణతపై కింది పెదవిపై బండరాయితో మోదినట్లు బలమైన గాయాలున్నాయి. శనివారం రాత్రి 9 గంటల తర్వాత ఎవరో మెడకు స్కార్ఫ్‌తో ఉరివేసి ముఖం గుర్తుపట్టకుండా ఉండేందుకు బండరాయితో మోది చంపి రోడ్డు పక్కన పడవేసినట్లు తెలుస్తుందని పోలీసులు తెలిపారు. మృతురాలు నల్లబెల్లి శివారు జగ్గు నాయక్ తండాకు చెందిన జర్పుల శౌరి(45)గా బంధువులు గుర్తుపట్టినట్లు తెలిపారు. శౌరి భర్త స్వామి 12 ఏళ్ల క్రితం మరణించాడు. ఇద్దరు కుమారులు సురేష్, వెంకటేష్ ఉన్నారు. పెద్ద కుమారుడు సురేష్‌కు భార్య అనూష, ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. వంజరపల్లి సర్పంచ్ భర్త అనీల్ ఫిర్యాదు మేరకు పర్వతగిరి సీఐ శ్రీనివాస్ కేసునమోదు చేసుకుని హత్యకు కుటుంబకలహాలా లేదా మరే ఇతర కారణాలున్నాయనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై భరత్ తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

- మృతుడి తండ్రి బంధువుల ఆందోళన
- దోషులను గుర్తించి శిక్షిస్తాం : సీఐ



ఉమర్ (ఫైల్)



బంధువులతో మాట్లాడుతున్న రూరల్ సీఐ రమేష్, ఎస్సై రాంచరణ్

మహబూబాబాద్ రూరల్ : అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన సంఘటన మున్సిపాలిటీ పరిధిలోని ఈదుల పూసపల్లిలో ఆదివారం చోటు చేసుకుంది. రూరల్ ఎస్సై బి.రాంచరణ్ తెలిపిన కథనం ప్రకారం ఎండీ. ఫకృద్దీన్-ఆశ దంపతుల ఏకైక కుమారుడు ఉమర్ (20) శనివారం రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. తెల్లవారుజామున కొందరు గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి ఆశ ఇంటిగేటు కొట్టి వెళ్లారు. కొంత సమయానికి ఆమె ఇంట్లో నుంచి బయటకు వచ్చి చూసేసరికి ఉమర్ తలకు తీవ్ర గాయామై రక్తస్రావంతో పడి ఉండడాన్ని గమనించింది. వెంటనే అతడిని మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. అతడిని పరీక్షించిన వైద్యులు మృతి చెందాడని నిర్ధారించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి విచారణ చేపట్టారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతికి గల కారణాలు పోలీసుల విచారణలో వెల్లడికానున్నాయి. మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులను స్థానిక వార్డు కౌన్సిలర్, కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వెన్నం లక్ష్మారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మహ్మద్ ఫరీద్ పరామర్శించారు.

బంధువుల ఆందోళన..

ఉమర్ మృతిపై కారణాలను పోలీసులు విచారణ చేస్తుండగా మృతుడి తండ్రి ఫకృద్దీన్ తరుపు బంధువులు మాత్రం తల్లి ఆశ అతడిని చంపి ఉంటుందని అనుమానం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న రూరల్ సీఐ బి.రమేష్, ఎస్సై బి.రాంచరణ్ ఈదులపూసపల్లికి చేరుకుని వారితో మాట్లాడారు. ఎవరికైనా అనుమానం ఉంటే తమకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. సమగ్ర విచారణ జరిపి దోషులను తప్పనిసరిగా శిక్షిస్తామని చెప్పారు.

‘పోలీస్ ప్రజావాణి’కి విశేష స్పందన

- వరంగల్ పోలీస్ కమిషనర్ రంగనాథ్
- 11న ప్రజల వద్దకు ‘పోలీస్ గ్రీవెన్స్’ కార్యక్రమం
- జనగామ వెస్ట్‌జోన్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు



సీపీ ఏవీ.రంగనాథ్

వరంగల్ క్రైం : వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ‘పోలీస్ ప్రజావాణి’కి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని వరంగల్ పోలీస్ కమిషనర్ సీపీ ఏవీ.రంగనాథ్ పేర్కొన్నారు. స్వీకరించిన ఫిర్యాదుల్లో 30 నుంచి 40 మాత్రమే పరిశీలన పూర్తవుతోందని, మిగిలినవి పెండింగ్‌లో పడుతున్నాయన్నారు. పెండింగ్ ఫిర్యాదుల్లో అత్యవసరమైనవి.. అనగా స్థానిక పోలీసులు ఫిర్యాదులపై చర్యలు తీసుకోని, స్థానికంగా పరపతి కలిగిన వ్యక్తుల నుంచి ఇబ్బందులకు గురవుతున్న, పోలీసులు తప్పుడు కేసులు నమోదు చేసినట్లు వచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఫిర్యాదుదారులకు కమిషనరేట్ నుంచి ఫోన్ ద్వారా సమాచారం ఇస్తామని వివరించారు. సూచించిన తేదీల్లో మాత్రమే ఫిర్యాదుదారులు కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించే పోలీస్ ప్రజావాణికి హాజరై నేరుగా సమస్యను వివరించే అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఫిర్యాదు చేయాల్సి వస్తే.. ముందు స్థానిక పీఎస్‌కు చెందిన ఎస్‌హెచ్‌ఓకు అందజేయాలని, అక్కడ న్యాయం జరగని పక్షంలో డివిజన్ పరిధి ఏసీపీ స్థాయి పోలీస్ అధికారి, జోన్ పరిధి డీసీపీ స్థాయి పోలీస్ అధికారికి ఫిర్యాదు చేయాల్సి ఉంటుందని వివరించారు. పోలీస్ కమిషనర్ జోక్యం అవసరమైన ఫిర్యాదుల సమాచారాన్ని 8712685294 వాట్సాప్ నంబర్‌కు పంపాలని, అలాగే మీ ఫిర్యాదులపై పోలీస్ అధికారులు సరైన చర్యలు తీసుకోకున్నా.. ఏదైనా అత్యవసరమైన ఫిర్యాదు చేయదలుచుకునే వారు సంక్షిప్త సమాచారంతో వరంగల్ పోలీస్ కమిషనర్ నెంబర్(8712685100)కు లేదా పరిపాలన విభాగం అదనపు డీసీపీ సెల్ నెంబర్(8712685000)కు సంక్షిప్త మెసేజ్ చేయాలని కమిషనర్ సూచించారు.

ప్రజల వద్దకే పోలీస్ గ్రీవెన్స్..

ప్రజల వద్దకు పోలీస్ గ్రీవెన్స్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్, డివిజన్ స్థాయిలో ఏసీపీలు, జోన్ పరిధిలో డీసీపీలు ప్రతి సోమవారం నాడు గ్రీవెన్స్ నిర్వహిస్తారని సీపీ తెలిపారు. ఇందులో భాగంగా తొలిసారి ప్రజల వద్దకు పోలీస్ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ఈనెల 11న (గురువారం) జనగామ జిల్లా కేంద్రంలోని వెస్ట్‌జోన్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 11 నుంచి జరిగే ఈ పోలీస్ ప్రజావాణిలో సీపీ రంగనాథ్ నేరుగా పాల్గొని ఫిర్యాదుదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని జనగామ జిల్లా ప్రజలు వినియోగించుకోవాలని సీపీ తెలిపారు.

అశోక్‌నగర్‌లో ఉప సర్పంచ్‌పై దాడి

ఖానాపురం : ఉపసర్పంచ్‌పై దాడి జరిగిన సంఘటన మండలంలోని అశోక్‌నగర్‌లో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అశోక్‌నగర్‌కు చెందిన ఉపసర్పంచ్ కుదురుపాక రాములు గ్రామస్తులతో కలిసి గ్రామశివారులోని వైన్‌షాపు వద్దకు వెళ్లాడు. ఈ క్రమంలో కాజీపేటకు చెందిన కిశోర్ అదే షాపులో మద్యం సేవిస్తున్నాడు. ఈ క్రమంలో అశోక్‌నగర్ మాజీ సర్పంచ్ పేరు తెలపాలంటూ రాములును అడిగాడు. మద్యం మత్తులో ఉండడాన్ని గమనించి తనకు తెలియదంటూ రాములు సమాధానం ఇచ్చాడు. వెంటనే మద్యం మత్తులో ఉన్న కిశోర్ పక్కనే ఉన్న బీరు బాటిల్‌తో తలపై దాడి చేశాడు. దీంతో తలకు తీవ్ర గాయాలు కావడంతో గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం నర్సంపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. దాడి చేసిన కిశోర్‌ను స్థానికులు పట్టుకోగా పోలీసులు సంఘటనా స్థలానికి అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయంపై ఎస్సై తిరుపతిని వివరణ కోరగా దాడి చేసిన విషయం వాస్తవమేనని సంఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదన్నారు. గతంలో భార్యభర్తల పంచాయితీ చేయగా కోపంతో ఉపసర్పంచ్‌పై కిశోర్ దాడిచేసినట్లు తెలిసింది.

విద్యుత్ షాక్‌తో పాడి గేదెలు మృతి



కన్నాయిగూడెం: మండలంలోని చింతగూడెంకు చెందిన ఆరు పాడె గేదెలు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. శనివారం రోజు మాదిరిగానే మేతకు వెళ్లిన పాడిగేదెలు ఆదివారం ఇంటికి రాకపోవడంతో రైతులు వాటికోసం వెళ్లగా విద్యుత్ షాక్‌తో మృతి చెంది ఉన్నాయి. గ్రామానికి చెందిన గోస్కుల బుచ్చక్కకు సంబంధించి రెండు గేదెలు, గోస్కుల స్వరూప ఒకటి, గోస్కుల వెంకటేశ్వర్లు ఒకటి, బొమ్మ రాజు సారక్క ఒకటి, బైరవేని సమ్మయ్యకు సంబంధించి ఒకటి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.

పాతాళగంగ పైపైకి..



బోరు నుంచి ఉబికి వస్తున్న నీరు

- బోరు నుంచి నిరంతరంగా వస్తున్న నీరు
- 5 ఎకరాల పంట సాగుకు ఉపయోగం

ఎస్‌ఎస్ తాడ్వాయి: బోరు నుంచి విద్యుత్ మోటారు సహాయం లేకుండానే పాతాళగంగ పైకి వస్తోంది. బోరులో నుంచి ఉబికి వస్తున్న ఊట నీటితో ఆ రైతు ప్రతిఏటా యాసంగిలో 5 ఎకరాల వరకు వరి పంట సాగుచేస్తున్నాడు. వివరాల్లోకి వెళ్తే.. మండల పరిధిలోని బోడుగూడెం శివారులోని పంట పొలాల్లో ఐటీడీఏ అధ్వర్యంలో నాలుగేళ్ల క్రితం గిరివికాస పథకం కింద గిరిజన రైతులకు బోర్లు వేశారు. విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో రైతులు మోటార్లను అమర్చుకోలేకపోయారు. కానీ ఓ గిరిజన రైతుకు వేసి వదిలేసిన బోరులో నుంచి మాత్రం నీరు పుష్కలంగా ఉబికివస్తోంది. దీంతో ఆయన పంట సాగుకు ఢోకా లేకుండా పోయింది. అదే విధంగా చుట్టు పక్కల వ్యవసాయ భూములకు కూడా కొంత మేరకు నీరు ఉపయోగపడుతుందని రైతులు చెబుతున్నారు. ఊటనీరు రుచిగా ఉండడంతో సమీప గ్రామస్తులు తాగునీటికి సైతం ఉపయోగిస్తున్నారు.

నాలుగేళ్ల నుంచి పంట సాగు



బోరులో నుంచి ఊటనీరు పైకి వస్తుండటంతో యాసంగిలో వరిపంట సాగు చేస్తున్నాను. ఐటీడీఏ అధ్వర్యంలో బోరు వేసి వదిలేశారు. తర్వాత కొద్ది రోజులకు బోరులో నుంచి చిన్నగా మొదలైన ఊట కొద్ది రోజులకు భారీగా పెరిగింది. నాలుగేళ్లగా నిరంతరాయంగా నీరు పైకి వస్తోంది. అప్పటి నుంచి యాసంగిలో వరి సాగుకు ఇబ్బంది లేకుండా పోయింది. బోరు వేయకముందు వర్షాకాలంలో తప్ప యాసంగి పంట సాగుకు నీటి సౌకర్యం లేదు.

- వట్టం విజయ్, రైతు

చిన్నారుల కిడ్నాప్ కలకలం!

- పోలీసుల గాలింపు..
- తల్లిదండ్రులకు అప్పగింత



తల్లి చెంతకు చేరిన చిన్నారులు

హసన్‌పర్తి: కిరాణా దుకాణానికి వెళ్లిన ఇద్దరు చిన్నారులు కిడ్నాప్ అయ్యారనే ఘటన ఆదివారం కలకలం రేపింది. 55వ డివిజన్ భీమారానికి చెందిన కొడకండ్ల మండలం లక్ష్మక్కపల్లికి చెందిన శ్రావణి-సోమన్న దంపతులు (ఆరేళ్ల బన్నీ, నాలుగేళ్ల చిన్ని) ఇద్దరు కుమారులతో కలిసి మూడ్రోజుల క్రితం భీమారంలోని బ్యాంకు కాలనీలో ఉంటున్న తమ బంధువుల ఇంటికి వచ్చారు. ఆదివారం మధ్యాహ్నం చిన్నారులు అల్లరి చేయడంతో తల్లి ఇద్దరికీ డబ్బులిచ్చి ఏమైనా కొనుక్కోమంది. కిరాణా దుకాణానికి వెళ్లిన చిన్నారులు అరగంటైనా ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు, బంధువులు ఆందోళనతో వారి కోసం గాలించారు. తమ కుమారులు కిడ్నాప్‌నకు గురయ్యారేమోనని పోలీసులకు ఫోన్ చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు పరిసర ప్రాంతాల్లో గాలించారు.

దారి తప్పి..

కిరాణం దుకాణానికి వెళ్లిన చిన్నారులు దారి తప్పి జవహర్‌కాలనీ వైపునకు వెళ్లారు. ఈవిషయం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. స్థానికుల సహాయంతో ఇద్దరు చిన్నారుల ఆచూకీని పోలీసులు కనుక్కున్నారు. అనంతరం వారిని తల్లిదండ్రులకు అప్పగించినట్లు ఎస్సై సతీశ్‌కుమార్ తెలిపారు.

బైక్‌ను ఢీకొన్న కారు.. ఒకరి మృతి



సిద్ధయ్య (ఫైల్)

భూపాలపల్లి రూరల్ : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని మోరంచపల్లిలో జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి మండలం రాంపూర్‌కు చెందిన చెరుకు సిద్ధయ్య (50) తన మోటార్‌సైకిల్‌పై పరకాలకు బంధువుల వివాహ వేడుకకు వెళ్లి తిరిగి వస్తుండగా మోరంచపల్లి బ్రిడ్జి వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న కారు బైక్‌ను ఢీకొట్టడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య చెరుకు సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు..

ఆత్మకూరు : రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని కొత్తగట్టు సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది.స్థానికుల కథనం ప్రకారం.. శాయంపేట మండలంలోని తహరాపూర్ గ్రామానికి చెందిన సాంబారి వినోద్ (30) ద్విచక్ర వాహనంపై గూడెప్పాడ్ సమీపంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో పెళ్లికి హాజరై తిరిగి మాందారిపేటకు వస్తుండగా కొత్తగట్టు సమీపంలో మూలమలుపు వద్ద బైక్ అదుపు తప్పి పక్కన ఉన్న సైన్‌బోర్డును బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో వినోద్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి సదానందం ఫిర్యాదు మేరకు ఆత్మకూరు సీఐ కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతున్న వృద్ధురాలు..

టేకుమట్ల: టేకుమట్ల-ఆశిరెడ్డిపల్లి ప్రధానరోడ్డులో శనివారం రాత్రి గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాల పాలై వరంగల్ ఎంజీఎంలో చికిత్స పొందుతున్న దాసరి కొమురమ్మ(70) ఆదివారం ఉదయం మృతి చెందినట్లు ఎస్సై చల్ల రాజు తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. హన్మకొండ జిల్లా కమలాపూర్‌కు చెందిన దాసరి కొమురమ్మ టేకుమట్ల నుంచి ఆశిరెడ్డిపల్లిలోని తన బంధువుల ఇంటికి కాలినడకన వెళ్తున్న క్రమంలో గుర్తుతెలియని వాహనం ఢీకొంది. దీంతో ఆమె తలకు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం 108 వాహనంలో వరంగల్ ఎంజీఎంకు తరలించగా ఆదివారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి మేనల్లుడు కాటం రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నేటి నుంచి ఎంటెక్ ఫస్ట్ సెమ్

కేయూ క్యాంపస్: కేయూ పరిధిలో ఎంటెక్ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ పరీక్షలు (రెగ్యులర్, ఎక్స్, ఇంప్రూవ్‌మెంట్) ఈనెల 8వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ రాధిక తెలిపారు. ఈనెల 8, 10, 12, 15, 17, 19 తేదీల్లో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

HOUSE FOR SALE

■ఉర్సుగుట్ట నుండి ఖాజీపేట్ వెళ్ళు 150 ఫీట్ల రోడ్డు ప్రక్కన, భట్టుపల్లి SR Prime School కు ఎదురుగా 2 & 3 BHK Independent Houses అమ్మకానికి కలవు. సెల్: 7660008666, 8309035091. [WA-26995]

■ములుగురోడ్డు కాకతీయ కెనాల్ కన్నేమూల గణపతి టెంపుల్‌కి దగ్గరలో G+1తో గల Independent Houses అమ్మకానికి కలవు. సెల్: 7660008666, 8309035091. [WA-26997]

■వరంగల్, రంగశాయిపేట, శేషాద్రిహిల్స్‌లో E/F తో గల డీలక్స్ Ready to Occupy 2 BHK House అమ్మకానికి కలదు. సెల్: 7660008666, 8309035091. [WA-26996]

FLAT FOR SALE

■KUDA కాలనీ, 100 ఫీట్ల రోడ్డుకి, SPR School కు దగ్గరలో Stilt Plus 5 ఫ్లోర్స్ అపార్ట్‌మెంటులో 2 & 3 BHK Luxury Flats అమ్మకానికి కలవు. సెల్: 7660008666, 8309035091. [WA-26994]

PLOT FOR SALE

■GWMC H.No. 28-5-474/A/1 హన్మకొండ చౌరస్తా నుండి 2KM లోపల తూర్పు ఫేసింగ్ 300 గజాలలో నూతనంగా నిర్మించిన ఒకరూము చుట్టూ కాంపౌండ్ వాల్ మరియు గేట్ నిర్మించి కుల్స్ కూడా వేసినది అమ్మబడును. సెల్: 9395561655. [W-785533]

SERVICES

■మా Bakery లో Fruit Juices Milk Shakes మరియు Ice Cream Scooping స్వంతముగా Sale చేయుటకు ఆసక్తి గలవారు సంప్రదించండి: 8897400681. [W-785532]

LOANS

■బాలాజీ లోన్స్ వరంగల్, మార్టిగేజ్‌లోన్, పర్సనల్‌లోన్, బిజినెస్‌లోన్, I.T. రిటర్న్స్ (G.S.T.) చేయబడును. కాకతీయ టాకీస్, వరంగల్. 8522825358, 9701432393. [M-1190686]

WANTED

■మా చికెన్ సెంటర్‌లో పనిచేయుటకు (2) ఇద్దరు వర్కర్స్ కావలెను. జీ॥ 15000/- + భోజనం + వసతి, ఖాజా & గౌస్ చికెన్ సెంటర్, మార్కెట్ ఏరియా, పర్కాల. సెల్: 9989460198 [W-1110370]

■చికెన్ సెంటర్‌లో పనిచేయుటకు వర్కర్స్ & సూపర్‌వైజర్స్ కావలెను. రూమ్ మరియు భోజనం సౌకర్యం కలదు. వివరాలకు సంప్ర॥ 9849332336, 9492261559. [W-785531]

■GNM నర్సులు మరియు ఫార్మసిస్ట్‌లు కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. సమయం: 12pm to 2 pm. [WA-0229]

■14,000/- జీతం, 8 గం॥ డ్యూటీ + OT, Qul: 8th, ఫ్రీ రూం, తక్కువ రేటుకు భోజనం, యూనిఫాం ఫ్రీ. సెక్యూరిటీ గార్డ్స్ కోదాడ దగ్గర చేయుటకు కావలెను. ✆ 86884 17132, 63008 79854, 93469 73791 [B-997]

■హోలీస్పర్శ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 16K-18K ఏజెంట్ కమీషన్ 6K ఫోన్ : 9640258899 [H-793423]

■అతి తక్కువ పెట్టుబడితో కంపెనీ నుండి పంపించే పాత రికార్డ్స్ చూసి కొత్తరికార్డ్స్ వ్రాసినందుకు వారంవారం అధిక ఆదాయం పొందండి. వివరాలకు ఫోన్ చేయండి. 77308 99508 [G-567]

■ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం॥ 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371684 [G-786224]

■పర్మినెంట్ జాబ్స్, ప్రముఖ సంస్థ నందు డేటా ఎంట్రీ ఆపరేటర్స్, సూపర్‌వైజర్, క్లర్క్, ఆఫీస్ బాయ్స్ కావలెను. Qul: 5 to డిగ్రీ, జీతం: 15000 to 35000 ఫోన్ : 9059630792 [HA-6163]

WANTED TEACHERS

■Wanted qualified teachers and PET's for (Nur to VII all subjects) Contact: 7416744459, 741644469. [W-1002199]

4 లైన్ల క్లాసిఫైడ్ ప్రకటన 260/-రూ॥ అదనపు లైను 60/-రూ॥లు మాత్రమే 5% GST అదనము

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకై సంప్రదించండి
హన్మకొండ 9010144453
వరంగల్ 9705748198
నర్సంపేట 9010144453
జనగామ 9951602871
మహబూబాబాద్ 9010144453
జయశంకర్ భూపాలపల్లి 9705748198

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

www.sakshi.com